60th Year of Publication వజ్రోత్సవ సంవత్సరం

# జమీన్ రైతు

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి: 60 సంచిక: 27
7-7-1989
నెల్లూరు
శుక్రవారం
12 పేజీలు రూ 1.50

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు
మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

# ఎన్నికలలోగా విశ్వామిత్ర అనుమానమే!

ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు మరొకసారి హైకోర్టు ఆదేశాలను ధిక్కరించారు. భారతదేశంలోని చట్టాలు, న్యాయస్థానాలు, సాంప్రదాయాలకు తాను అతీతుడన్న వైఖరితో ఆయన వ్యవహరించడం మనకేమీ కొత్త కాదు. విశ్వామిత్ర చిత్ర నిర్మాణంపై వచ్చిన రిట్ పిటిషన్లను అనుమతిస్తూ హైకోర్టు ధర్మాసనం చాలా తీవ్రమైన ఆరోపణలే చేసింది.

మంత్రులు, ముఖ్యమంత్రులు స్వంత వ్యాపారాలు చేయడం ఖచ్చితంగా అధికార దుర్వినియోగం క్రిందకే వస్తుందని అభిప్రాయపడడంతోపాటు, సామాన్య జనం ప్రయోజనాలు, ప్రజాజీవితంలో పరిశుద్ధత దృష్ట్యా మంత్రులు, ముఖ్యమంత్రులు స్వప్రయోజన వ్యాపకాలలో పాల్గొనడం పదవి విలువలను కాలరాయడమేనని స్పష్టంగా పేర్కొన్నారు న్యాయమూర్తులు. ముఖ్యమంత్రులకు ప్రవర్తనా నియమావళులు చట్టపరంగా లేకపోయినా అవి వున్నట్లే భావించడం వారి నైతిక ధర్మమనికూడా కోర్టు పేర్కొన్నది.

ఇంకొక ముఖ్యమంత్రి అయితే ఆ వ్యాఖ్యలు వినగానే పదవినుంచి తప్పుకునేవాడు. కాని ఎన్. టి రామారావుకు ఆ వ్యాఖ్యలు చీమకుట్టినంత నొప్పినికూడా కల్గించలేదు. ఆయన వాటిని లెక్కచేయకపోవడమేకాదు. దేవుడు అడ్డం వచ్చినా తన సినిమా నిర్మాణం ఆగదని బహిరంగంగా ప్రకటించి న్యాయస్థానాల పట్ల తనకున్న చులకన భావాన్ని బయట పెట్టుకున్నారు.

## హైకోర్టును తృణీకరించినా సెన్సార్ చిక్కులు?

హైకోర్టు తుది విచారణ ఆగస్టు 7తేదికి వాయిదా వేసింది. అప్పటికూడా విశ్వామిత్ర నిర్మాణం రాజ్యాంగబద్ధం కాదని హైకోర్టు తీర్పు చెప్తే పరిస్థితి ఏమిటన్నది పరిశీలకులకు అర్థంకాని సమస్య. కొందరు చెప్పడం ఆగస్టులోగా ముఖ్యమంత్రి సినిమాలో తనపాత్ర షూటింగ్ పూర్తి చేసి, ఒకవేళ హైకోర్టు వ్యతిరేకంగా తీర్పు చెప్పినా ఇబ్బందిలేకుండా జాగ్రత్త పడతారని అంటున్నారు. అందువల్లే ఆయన ఒక్కొక్కరోజంతా నాచారం వదలి బయటకు రావడంలేదు. మొన్న బుధవారం ముఖ్యమంత్రి సీనియర్ ఐ ఎ ఎస్ అధికారులను కూడా కలుసుకోను నిరాకరించి షూటింగులో నిమగ్నమైపోయారు. ఒక్క ఫైలూ చూడలేదు.

సెక్రెటేరియట్‌లో ముఖ్యమంత్రి పరిశీలించవలసిన ఫైళ్ళ సంఖ్య వందలు దాటి వేలకు చేరుకున్నది. రాష్ట్ర ప్రభుత్వ కార్యకలాపాలు సైతం చూస్తున్నానని జనాన్ని నమ్మించడానికి ఆయన పత్రికల వారిని ఆశ్రయిస్తున్నారు. రెండు రోజులకొకసారి ప్రెస్ కాన్ఫరెన్సులు పెట్టడానికి కారణమదే!

ఆయన సర్వం మరచి స్టుడియోకు అంటిపెట్టుకుని వున్నప్పటికీ, షూటింగు మాత్రం ఆశించినంత వేగంగా జరగడంలేదని ఇంకొందరంటున్నారు. ఇప్పుడున్న ఊహాగానాలనుబట్టి అక్టోబరులో ఎన్నికలు జరిగితే, సినిమావిడుదల వీలుకాకపోవచ్చునంటున్నారు. అక్టోబరు విడుదలకు కనీసం సెప్టెంబరులోనైనా సినిమాను సెన్సారుకు పంపాలి. అందువల్ల రెండంటే రెండు నెలలలో షూటింగు, డబ్బింగ్, ప్రాసెసింగ్ వంటి కార్యక్రమాలన్నీ పూర్తిచేయవలసి వుంటుంది. ఆరేళ్ళ తర్వాత తీస్తున్న సినిమాకు అంత హడావుడిగా రీళ్ళు చుట్టేసేందుకు ఎన్టీఆర్ కు మనసు వప్పుతుందనుకోలేము.

అయితే ఆయన ఈ సినిమా తీసేదే ఎన్నికలకోసం. ఎన్నికలలోగా విడుదల చేయలేనప్పుడు ఇంత రాద్ధాంతం, ఇన్ని విమర్శలు అర్థరహితమౌతాయి. ఒకవేళ ఎన్టీఆర్ తొందరపడి సినిమాను సిద్ధంచేసినా సెన్సార్‌దశలో చిక్కులు తప్పవని

-కొరవ 7వ పేజీలో

పాదరక్షల ప్రపంచంలో ఫ్యాషన్లవాకిలికి తలుపులు తీస్తున్నాం-
అందమైన చెప్పులతో మీ ఆనందాన్ని ఇనుమడింపజేస్తాం!

పాదరక్షల పని
పాదాలను రక్షించడమే కాదు-
పాదాలకందం తేవడంకూడా!
రక్షణే ముఖ్యమనుకుంటే
పావుకోళ్ళు వేసుకుంటేచాలు-
వందలు, వేలు పెట్టడమెందుకు?
మా దృష్టిలో అందమైన,
మీ కాళ్ళకు తగిన చెప్పుల సెలక్షన్
ఎప్పుడూ రాస్పి కాదు-
అది ఖచ్చితంగా ఛాయిసే!
సందలాది అందమైన రకాల
పాదరక్షలలో మీకు నచ్చేది ఏకో
మీరు మెచ్చేది ఏకో 'ఛాయిస్' మీదే!

"ఛాయిస్"కు విచ్చేయండి
మీ కాళ్ళకు రక్షణ
మీ నడకకు సుఖం
మీ వ్యక్తిత్వానికి అందం
తెచ్చిపెట్టే సుగుణత్రయం
కల్గిన పాదరక్షలు ఎందుకోండి
అందుకు మేమిచ్చే గిఫ్ట్-
సరసమైన ధరలతోవచ్చే
ఆనందమే!

89 జూలై 10 తేది శుభప్రారంభం

Choice Shoe Corner

ఎయిర్ కండిషన్డ్
సి ఎస్ సి కాంప్లెక్స్, వి ఆర్ కాలేజి దగ్గర
నెల్లూరు-524 001. ఫోన్ : 7952.

# ముఖ్యమంత్రి మెడలొంచిన నెల్లూరు కాంట్రాక్టరు కథ!

వెల్లువంగ ప్రజాస్వామికుడినని, అవినీతి [illegible] రాజ్యాంగ వేదికపైననీ, ఉన్నతంగా తీసుకోవడం తెలియనివాడి నని సగర్వంగా స్వంతడబ్బా వాయించు కొనే మహామహుడనిపించిన మాన్య ముఖ్య మంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ఏలుబడి కాలంలో, తన వ్యక్తిగతమైన స్వార్థం కోసం ఎటువంటి దిగజారుడుకైనా ఎట్లా సిద్ధపడుతారో తెలియజేసే కథనం ఇది. చదవండి.

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ క్రింద కాకతీయ కాలువకు 18 కిలోమీటర్ల దూరం లైనింగ్ చేసే పనికి ప్రభుత్వం టెండర్లు పిల్చింది. 9 మంది బడా కాంట్రాక్టర్లు టెండర్లు వేశారు. దాని వివరాలు ఇవి.

| కంపెనీ పేరు | టెండరు మొత్తం |
|---|---|
| ప్రసాద్ అండ్ కో | 9,68,58,410 |
| డి. సుబ్బారావు అండ్ కో | 8,90,66,070 |
| ఆర్. వెంకట్రామయ్య నెల్లూరు | 7,91,01,632 |
| కె. వెంకటేశ్వర్లు అండ్ కో హైదరాబాదు | 8,72,07,626 |
| వెంకటేశ్వర ఇంజనీరింగ్ హైదరాబాదు | 8,59,87,081 |
| పయనీర్ బిల్డర్స్, హైదరాబాదు | 8,66,26,884 |
| ప్రోగ్రెసివ్ కాంట్రాక్టర్స్ ప్రై. లి., హైదరాబాదు | 9,88,41,114 |
| కేసర్ సింగ్ అండ్ కో హైదరాబాదు | 8,81,74,960 |
| గుమ్మడి రామలింగారెడ్డి అండ్ కో, హైదరాబాదు | 8,90,88,962 |

ఈ తొమ్మిదిమంది కాంట్రాక్టర్ల టెండర్లలో నెల్లూరు కాంట్రాక్టరు శ్రీ వెంకట్రామయ్యది అందరికంటే తక్కువ మొత్తం

> **50 లక్షల స్వాహా కుంభకోణం నడిపిన కాంట్రాక్టరును శిక్షించమని చెప్పిన ఎన్ టి రామారావు ప్లేటు ఫిరాయించి ఆ గోల్మాల్‌ను వెలికి తెచ్చిన హెచ్. కె. బాబునే బదలీ చేయడానికి కారణమేమి?**

కాబట్టి ఆ పని ఆయనకివ్వడమే సమంజసం. అధికారులూ అదే సిఫార్సు చేశారు; పని కేటాయించారు కూడా! ఇక్కడి వరకు తప్పెన్నడానికి, లోపం చూపడానికి ఆస్కారంలేదు.

అయితే వెంకట్రామయ్య సిద్ధపడిన మొత్తానికీ, పయనీర్ బిల్డర్స్ వారి తరువాతి లోయస్ట్ టెండర్‌కు మధ్య వ్యత్యాసం 65 లక్షలుంది. అందరికంటే అధికం తక్కువ రేటు కోట్ చేయడం వెంకట్రామయ్యను కడుపుమండించినట్లుంది. వెంటనే ఆయన ప్రాజెక్టు సూపరింటెండింగ్ ఇంజనీరును బుట్టలోవేసుకొని తన టెండరును 8 కోట్ల 89 లక్షలుగా దిద్దించివేశాడట. అంటే 48 లక్షల అదనపు ఆదాయానికి దోచివేశాడన్నమాట. ఇంజనీర్లు వెంకట్రామయ్యకి జోహుకుంచెప్పి ఆయన మార్పుచేసిన టెండరునే పై అధికారులకు పంపి, పని ఇప్పించారు.

ఇర్రిగేషన్ కార్యదర్శి శ్రీ టి. ఆర్. ప్రసాద్, అడిషనల్ కార్యదర్శి శ్రీ హెచ్. కె. బాబు ఈ గోల్మాల్‌ను కనిపెట్టి, వెంటనే ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేశారు. ఆయన విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దర్యాప్తుకు ఆదేశించారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ శ్రీ కె. రామకృష్ణారావు డిపార్ట్‌మెంటల్ దర్యాప్తు జరిపి సంబంధిత సూపరింటెండింగ్ ఇంజనీర్‌ను, మరి ముగ్గురు ఉద్యోగులను సస్పెండ్ చేయాలని ఆదేశించారు. దీనికి ముఖ్యమంత్రి ఆమోదముద్ర వేశారు. ప్రాజెక్టుకు పెట్టుబడి పెడుతున్న వరల్డ్ బ్యాంకు ఈ కుంభకోణంపై తన దర్యాప్తు జరిపి, కాంట్రాక్టరు వెంకట్రామయ్యను డిస్‌క్వాలిఫై చేయాలని, అతని ఆస్తులను స్వాధీనం

-కొరవ 10వ పేజీలో

## పినాకిని తీరం

### యువజనకాంగ్రెస్ అవసరమా?

యూత్ కాంగ్రెస్ అంటూ ప్రత్యేకంగా ఒక సంఘం అవసరమా? అడక్కూడదుగానీ ఏ ఇతర రాజకీయ పార్టీలకైనా యువజన విభాగాలు అవసరమా? ఓటుకు వయస్సు పద్దెనిమిదేళ్ళుగా నిర్ణయించిన తర్వాతకూడా అవి అవసరంకాదా?

యువకులంటే పద్దెనిమిదేళ్ళకు పైబడిన వారేగాని, క్రిందివారుకాదు. పద్దెనిమిదేళ్ళు నిండినవారు అసలు రాజకీయపార్టీలోనే సభ్యులుగా చేరవచ్చు. రాజకీయపార్టీలు యువకుల మద్దతు కావాలంటారు, పార్టీలను కొత్తరక్తంతో నింపాలంటారు. యువకులు లేని పార్టీ నిస్తేజము, శక్తిహీనము అవుతుంది. ఏ పార్టీ అయినా అటు వృద్ధులతో నిండివుంటే లేవలేదు; ఇటు యువకులమయమైతే నిలుపునిదానం లేకుండా పరుగులెత్తుతుంది. అందువల్ల అనుభవపరులైన పెద్దలు, అనుభవాన్ని గడించి భవిష్యత్తులో బాధ్యతలు స్వీకరించవలసిన యువకులు కలిసివుంటే ఏపార్టీ అయినా ఒడిదుడుకులు లేకుండా సాగుతుంది. అందువల్ల ఏ రాజకీయ పార్టీకైనా యువజన విభాగం అంటూ వేరుగా లేకుండా, యువకులుకూడా ప్రధాన రాజకీయపార్టీ సభ్యులుగా వుండడమే బాగుంటుంది.

యూత్ కాంగ్రెసుకు ఇది మరీముఖ్యం. ముఠా పోట్లాటలలో యూత్ కాంగ్రెస్‌కన్నా అసలు కాంగ్రెసేమేలు. అసలు కాంగ్రెస్ లోనివర్గాలు యూత్ కాంగ్రెస్‌లో చొరబడుతున్నాయి. కాంగ్రెసు నాయకులు ఒకరి క్రింద ఒకరు సైగ్గా గోతులు త్రవ్వుకుంటే; యూత్ కాంగ్రెసీయులు [illegible] అంటూ వ్యక్తిగతంగా ఫూగిపోతున్నారు. ఇందులోని స్పర్థలు, కలహాలు కొన్నిచోట్ల కొట్లాటలవరకు పోతున్నాయి. పదవుల పోటీలు, కక్షలు కార్పణ్యాలు తీవ్రరూపం ధరిస్తున్నాయి. కాంగ్రెస్ నాయకులు వుడుకురక్తం కలిగిన యువకులను తమ స్వార్థరాజకీయాలకు దుర్వినియోగపరచుకుంటున్నారు. యూత్ కాంగ్రెస్ వల్ల ప్రత్యేక ప్రయోజనము, అదనపు బలము రాకపోగా, తీర్చలేని వీరి తగాదాలతో కాంగ్రెసే బలహీనపడుతున్నదా అనిపిస్తుంది. ఇతర రాజకీయపార్టీలకు యూత్ విభాగాలున్నాయిగాని, యూత్ కాంగ్రెస్‌వలె అవి పేచీలు పడుతున్నట్లు చూడడంలేదు.

ప్రధానిమొదలు ప్రతిఒక్క కాంగ్రెస్ నాయకుడు యువకులు రావాలని కలవరిస్తున్నారు. నిజానికి యువకులులేని పార్టీ కృశించి నశించిపోతుంది. అందువల్ల రెండవ శ్రేణి నాయకత్వానికి కాంగ్రెస్ లోనే వుండి యువకులు అనుభవం గడించడం అవసరం; అందులో ఎవరికీ రెండు అభిప్రాయాలకు తావులేదు. కాని విచిత్రమైన కొత్త పరిణామమొకటి పొడసూపుతున్నది. ముసలివాళ్ళు యువకులు కావాలని కలవరిస్తుంటే, యువకులు వృద్ధులు వర్ధిల్లాలని వుర్రూతలూగుతున్నారు. ఏమిటీ విపరీతం? ఏమిటీవిడ్డూరం? పెద్దవాళ్ళలో ఎవరో ఒకరిని అనుసరించడమో, అండ పెట్టుకొని వుండడమో చేయగలిగితే శ్రమ లేకుండా అనతికాలంలో ఏదైనా పదవిని పొందవచ్చుననేది యువకుల వుద్దేశ్యమై వుండవచ్చు. కాని నాయకత్వాలుగాని,

—కొరవ 8 వ పేజీలో




# కాల్వ పూడికతీయించడానికి ఇంత ప్రాధేయపడాల్నా?

పెన్నా ఆనకట్ట నుంచి సర్వేపల్లి రిజర్వాయర్‌కు నీరు సరఫరాచేసే కాలువ కనుపూరు యాగర్లకు అటు, ఇటు పూడిపోయివుంది. ఈ పూడిక ప్రాంతం దాదాపు 10 కిలోమీటర్లుంటుంది. అందులో కనుపూరు యాగర్ల క్రింద నాలుగున్నర కిలోమీటర్ల దూరమైతే, అసలు కాలువే కన్పడకుండా పూడిపోయింది. దశాబ్దాల పైనుండి మరమ్మత్తులకు నోచుకోలేకపోవడంవల్లే ఈ దుస్థితి. ఫలితంగా అధిక భాగం నీళ్ళు రిజర్వాయర్‌కు ఎక్కక, నక్కలకాల్వ ద్వారా సముద్రానికి చేరుకుంటున్నాయట.

ఎందుకు పట్టించుకోవాలి. పి. డబ్ల్యు. డి. అధికార్లకు మంచిబుద్ధిపుట్టి ఆ నాలుగున్నర కిలోమీటర్ల దూరం పూడికతీయించడానికి టెండర్లు పిల్చారట. అయితే కాంట్రాక్టర్లెవరూ ముందుకు రాలేదు. దానితో సంబంధిత అసిస్టెంట్ ఇంజనీరు రైతులందరినీ రిజర్వాయరు దగ్గరకు రమ్మని పిల్చి కుంటగట్టుకు నాలుగురూపాయల లెక్కన రైతులే పూడికతీయించుకోవాలని ప్రాధేయపడుతూ చెప్పారట. రైతులు పొలాల్లో మరమ్మత్తులంటే కుంటగట్టుకు ఐదారు రూపాయలు చెల్లిస్తున్న రోజుల్లో నాలుగు రూపాయలకు కాల్వపూడిక తీయడం ఎట్లా సాధ్యమౌతుందని గుర్నూరివారిపాలెం రైతు శ్రీ ఈపూరు వెంకురెడ్డి ప్రశ్నిస్తున్నారు.

ఎస్. ఇ. గారూ..మీకు అవినీతి పరులనే పేరు రాలేదు; అందుకు సంతోషమే కాని అసమర్థులనే పేరు వస్తున్నది; లోపం ఎక్కడున్నదో సవరించుకొని రైతులకు శాశ్వతంగా ఉపయోగపడే మంచి పనులు చేయండి; కాలువకు పూడిక తీయించలేని దౌర్భాగ్యస్థితిలో పి. డబ్ల్యు. డి. శాఖవుండందే నవ్విపోరా!

## జిల్లావార్తలు

### యానాదినాయుడు మూల స్తంభంకాదు; చెదపురుగు

ఇందుకూరుపేట మండలం తెలుగునాయకుడు శ్రీ జక్కేపాటి యానాదినాయుడు కాంగ్రెస్‌లో చేరినట్లు ప్రకటిస్తూ గతవారం మేము వ్రాసిన వార్తపట్ల అరుగురు తెలుగు సర్పంచ్‌లు అభ్యంతరం చెప్తున్నారు. యానాదినాయుడు ఇంతకాలం పార్టీకి మూలస్తంభంవలెవనిచేశాడని మేము వ్రాస్తే..కాదు, చెదపురుగు వలె పార్టీని క్షీణింపచేశాడని వీరంటున్నారు. 1983, 1985 శాసనసభ ఎన్నికలు; 1984 పార్లమెంట్ ఎన్నికలు; మండల జిల్లా ప్రజా పరిషత్ ఎన్నికలు, సింగిల్‌విండో, చక్కెర ఫ్యాక్టరీ ఎలక్షన్లు...ఇట్లా అన్నిట్లోనూ నాయుడు పార్టీకి ద్రోహం చేశాడని, శ్రీ టి. రామానుజులరెడ్డి ఆరోపణ. ఆయన పార్టీని వదలిపోవడంవల్ల దేశం పార్టీకి ఎంతోమేలు జరిగిందని వీరి అభిప్రాయం.

ఎవరి అభిప్రాయం సరైనదో రేపటి ఎన్నికలలోగాని తేలదుకదా!

### నీళ్ళునిలవని గ్రిద్దలూరుచెరువు

సైదాపురం మండలం గ్రిద్దలూరు గ్రామంలోని తవిటివాగు చెరువులో నీళ్ళు నిలవడంలేదట. ఈ చెరువు నిర్మాణ సమయంలో కట్టం ఎత్తును ఎస్టిమేషన్ కంటే తగ్గించి పోశారట. అందువల్ల ఆయకట్టుకు తగినన్ని నీళ్ళు నిలవపెట్టలేకపోతున్నారట. దీని ప్రధానకాలువ పరిస్థితీ అంతేనంటున్నారు. సరిగా ప్రవహించక పో

-తరువాయి 10 వ పేజీలో

# మంత్రికి, కలెక్టర్‌కు మధ్య విభేదాలు?

జిల్లామంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా కలెక్టరు శ్రీ కొప్పుల రాజుల మధ్య మనస్పర్థలు పొడసూపినాయా? జరుగుతున్న కొన్ని సంఘటనలను పరిశీలిస్తే ఈ అనుమానానికి బలం చేకూరుతున్నది. ఈమధ్య కలిగిరి మండలం, తాపేలి ముస్తాపురం గ్రామ సర్పంచ్‌కి, విలేజి అసిస్టెంట్‌కి మధ్య చిన్న ఘర్షణ జరిగింది. సర్పంచ్ శ్రీ మాలేపాటి జనార్ధననాయుడు, తన గ్రామంలో ఎవరికో కులం సర్టిఫికేట్ కావాలని విలేజి అసిస్టెంట్ శ్రీ పద్మనాభరెడ్డిని కోరాడట. అందుకతను నిరాకరించాడట. దానిపై ఇద్దరిమధ్య వివాదం పెరిగి, చెయిచేసుకునే పరిస్థితి ఏర్పడింది. ఆ తర్వాత ఇద్దరూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

జనార్ధన నాయుడు, కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చేర్మన్ శ్రీ చదూరి బాబూరావు అనుచరుడు. ఒక సాధారణ రెవిన్యూ ఉద్యోగి పదిమంది ఎదుట తన అనుచరుడ్ని కొట్టడం అన్యాయమని ఆయన మంత్రికి ఫిర్యాదుచేశాడు. దీనిపై విచారణ జరిపించి, అప్పటివరకు అసర్పంచ్ జోలికి పోలీసులెవరూ రాకుండా చూడమని రామనారాయణరెడ్డి కలెక్టరుకు చెప్పారట.

ఆ తర్వాత కలెక్టరుగారు మంత్రితోటి తరుపరి పర్యటనకువెళ్ళి, ఆ గ్రామ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌ను గెస్టుహౌస్‌కు పిలిపించి, ఆ సర్పంచ్‌ను తక్షణం అరెస్టుచేసి నాన్ బెయిలబుల్ సెక్షన్ క్రింద కేసుపెట్టమని ఆదేశించారట. ఈ విషయం జరుగుతున్న పొరపాటుతో తెలుగుదేశం నాయకులందరూ జగ్గమీద గగ్గోలుగా మండిపడ్డారు.

## ఎమ్మెల్యేలలోనూ అసంతృప్తి

సర్పంచ్‌కూడా తెలివిగా, అర్జంటుగా డి. ఎస్. పి. ని 'ప్రసన్నుడ్ని' చేసుకొని ఆయన సమక్షంలో అరెస్టయి, బెయిల్ కూడా తీసుకుని బయటకు వచ్చేశాడట. మొత్తంమీద ఈ గొడవ చిలికిచిలికి గాలివానగామారి అధికారులకు, రాజకీయవాదులకుమధ్య ప్రతిష్టాసమస్యగా పరిణమించింది. ఈ వివాదంలో రామనారాయణరెడ్డి తనపార్టీ ప్రక్కకు మొగ్గితే, కలెక్టరుగారు తన ఉద్యోగులను వెనకేసుకొని వస్తున్నట్లున్నారు.

-తరువాయి 10వ పేజీలో


రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు గొప్ప సదవకాశం!

కేవలం రూ. 250/- లు చెల్లించి

(ఫైనాన్స్ మరియు హ్యాండ్లింగ్ ఛార్జీల నిమిత్తం)

అవంతి మోపెడ్ పొందండి.

*లైఫ్ టాక్స్ రిజిస్ట్రేషన్ ఇన్సూరెన్సులతో

*36 సులభవాయిదాలలో చెల్లించే సౌకర్యం.




షా ఫ బ్రదర్స్ నెం.1, ఆచారిస్ట్రీట్, నెల్లూరు.

SOLD & SERVICED BY:
Expo Machinery Limited
40-7-6/A, DONKA ROAD, MOGALRAJAPURAM, VIJAYAWADA-520010. PHONE: 63796.

SWETHA PUBS



విచిత్రసూత్రాలు ప్రేంగారా వైద్య చికిత్సానంతరం విశేషంగాపున్న 'సాక్షి' హీరోయిన్ దీప్తి

# ఏనాటికైనా చిరంజీవి కూడా గద్దె ఎక్కుతాడేమో!

జూన్ 24న "అర్ధరాత్రి యముడు. అమ్మాయికి మొగుడు" రజతోత్సవ వేడుకలు రాజమండ్రిలో లక్షలాది ప్రజల సమక్షంలో వైభవంగా జరిగాయి. దాసరి నారాయణరావు అధ్యక్షత వహించారు. తూర్పు గోదావరిజిల్లా ఎస్. పి. అయిన డి. టి. నాయక్, ఆయన సతీమణి ముఖ్యఅతిథులుగా వేదిక నలంకరించారు. "నేను పుట్టింది ఈ రాజమండ్రిలోనే. ఓనమాలు దిద్దిందీ, నా మొదటిచిత్రం 'పునాదిరాళ్ళు' షూటింగ్ జరిగిందికూడా ఈ రాజమండ్రిలోనే. పదిహేనేళ్ళ క్రితమే నేను సినిమా రంగంలో ప్రవేశించినప్పుడే, ఈ చిత్రంలో నా అత్తగా నటించిన మేటినటి వాణిశ్రీతో కలిసి స్టెప్స్ వేసి వుండేవాణ్ణి. కోదండ రామిరెడ్డి దర్శకత్వం వహించే చిత్రాలలో

### వాణిశ్రీ ఊహాగానం

నవ నేటివిటీ ఉంటూంటుంది. మొత్తంమీద నేడు నేను ఇంతఎత్తుకు ఎదగడానికి కారకులైన అభిమానులందరికీ నా హృదయపూర్వక వందనాలు" అన్నాడు చిరంజీవి. అల్లాగే ఇలా అంటే, అత్త తాను కోడలా వాణిశ్రీ సభలో నవ్వులు ప్రతిధ్వనించేలా ఇలా అంది: 'కలిసి ఉండి - ఎసి సీగా ఉండి', అని అనాడు నాతోపాటు స్టెప్స్ వేసిన ఒకాయన శెల్లి గద్దె ఎక్కి కూర్చున్నారు. అలాగే చిరంజీవి గారు కూడా ఎప్పుడో ఒకనాడు వెళ్ళిపోయి గద్దె ఎక్కుతారేమో ననిపిస్తోంది. అలా ఆయన అంచెలంచెలుగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే నా ఆకాంక్ష" అన్నాడు.

-కారవ 11వ పేజీలో

# ఎర్రమట్టికి చెరవిముక్తి

ఒంగోలు వాస్తవ్యుడు మాదాల రంగారావు ఆవేశపరుడు. అన్యాయాలను సహించలేక ఆర్భాటాలు చేస్తారు. ఆయన 'విప్లవ' చిత్రాల జగమునాన్ని ఆపాలనే దుష్ట అభివృద్ధి నిరోధకుల ప్రయత్నాల ఫలితంగా ఈయన ప్రతిచిత్రము విడుదలవడంలో జాప్యం జరుగుతూవచ్చింది. "ఎర్రమట్టి" చిత్రం కూడా నాలుగేళ్ళ అజ్ఞాతవాసానంతరం అవరోధాలు దాటి త్వరలో విడుదలవబోతోంది. దోసెడు నేల కోసం ఒక కుటుంబం మానవత్వంతో జరిపిన పోరాటం ప్రధాన ఇతివృత్తం. రాజకీయాలకు అతీతంగా మట్టికీ-మనిషికీ ఉన్న సంబంధాన్ని తెల్పుతూ, గ్రామీణ వ్యవస్థలోని లొసుగుల్ని ఎత్తిచూపుతూ, పోరాటం అవసరమని ఎలుగెత్తి చాటుతుందీ చిత్రం. మాదాల రంగారావు, రూప, లక్ష్మీప్రియ, జయశీల, శివరంజని, ప్రభాకరరెడ్డి, నర్రా, వీరభద్రరావు, ఎం. వి. ప్రసాద్ నటించారు. దర్శకత్వం: ధవళ సత్యం.

# ఎస్. గోపాలరెడ్డి ఔదార్యం

మహాబలిపురం రోడ్‌లో భార్గవ్ ఆర్ట్స్ ఎస్. గోపాలరెడ్డికి ఒకతోట వుంది. జూన్ 20 ఉదయం ఆయన ఆ తోటకు వెళ్తూండగా నిర్మానుష్యమైన ఒక ప్రదేశంలో నలుగురు వనితలు ఛిన్నవదనంతో కూర్చొనుండటం కనిపించింది. ఆయన కారును ఆపి, వాకబుచేయగా తాము మద్రాసు చూడటానికివచ్చిన బస్సు ఆ ప్రాంతంలో ప్రమాదానికి గురైందనీ, ఒకరు అక్కడికక్కడే మరణించారనీ, గాయపడ్డ తమను పక్కనవ చెంగల్పట్టులో వైద్యం చేయించాక తీసుకొచ్చి ఇక్కడ వదిలేశారనీ బోరున విలపించారు. గోపాలరెడ్డి హృదయం ద్రవించిపోయింది. ఆ కీ పే రు కు చెందిన ఆ వనితలను తన తోటదగ్గరికి తీసుకెళ్ళి భోజన సదుపాయాలు కల్పించడమేకాక, వారికి రైలుటిక్కెట్లుకొని, మరికొంతడబ్బు చేతికిచ్చి, ఆ రాత్రే సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లో ఊరికి పంపే ఏర్పాట్లు చేశారు. ఆపదలో వున్నవారిని ఆదుకుంటూ, గుప్తదానాలుచేసే ఇలాంటి సహృదయులు కొందరైనా వున్నారుగనుకనే మనదేశం ఈమాత్రమైనా వుంది. అవి ఈ సంఘటన గురించి ఒక సీ వి యర్ నటుడు వ్యాఖ్యానించారు.

# విజయశాంతి గడుసుతనం

నటి విజయశాంతి అమాయకురాల్లా కనిపిస్తుంది. కాని, ఆవులిస్తే పేగులు లెక్కపెట్టగలదన్న సంగతి ఆమెను బాగా ఎరిగున్న వారికే తెలుసు. మద్రాసులో టీక, మార్కెట్‌లో కనిపించే ఈమె హిందీ చిత్రాల షూటింగ్‌లలో పాల్గొనడానికి బొంబాయికి వెళ్ళినప్పుడల్లా అక్కడ జీన్స్, సల్వార్-కమీజ్‌లలో ఎంతో గ్లామరస్‌గా తిరుగుతూంటుంది. అందుకే రెండు చిత్రాలలో జయప్రదకు అనుకున్న రెండుపాత్రలు తను దక్కించుకోగల్గింది. పత్రికలవాళ్ళతో "ఆ పాత్రలకు జయప్రదను అనుకున్నట్లు నాకుతెలియదుసుమండీ! ఆపాత్రలను కాజేయడానికి నేనెలాంటి ప్రయత్నాలూ చేయలేదు. వాటంతటవే నాకు వచ్చాయి. జయప్రద నాకన్నా సీనియర్ నటి. ఒప్పుకోక తప్పదు. కానీ, ఆ పాత్రలకు తక్కువ వయసు తక్కువ గలవారిని తీసుకోవాలనిపించిందేమో. నన్ను బుక్ చేసేశారంతే" అని చెప్పింది లౌక్యంగా.

## తల్లీ కూతుళ్ళ లడాయి

తల్లి కూతుళ్ళు జుట్లు పట్టుకొని ఒకరిమీద మరొకరు పోలీసులకు కంప్లయింట్‌లు ఇచ్చుకోవడంవరకు వెళ్ళడం సినీనారంగంలోనే సంభవిస్తుంది. "దీప, మరికొందరితో కలిసి తమ స్వంతభవనంలో వ్యభిచారం జరుపుతోందిగనుక ఆ ఇంట్లోకి మమ్మల్ని రానివ్వడంలేదు. ఆమెను కొందరు దుర్మార్గులు అరచేతుల్లోవుంచుకొని కీలుబొమ్మల్లా ఆడిస్తున్నారు. వాళ్ళబారినుండి అమ్మాయిని రక్షించండి" అని దీప తల్లి విక్టోరియా ఫిర్యాదుచేసింది. ఇదిలావుండగా పోలీసు కమీషనర్‌కు దీప చేసిన ఫిర్యాదులో "మా అమ్మచేసింది తప్పుడు ఫిర్యాదు. నా సినిమా పలుకుబడికి, రాజకీయ జీవితానికి మచ్చతెచ్చే విధంగా, నా భవిష్యత్తును బుగ్గిపాలు చేయడానికి ఆమె ఎన్నో అసత్యప్రచారాలు చేస్తోంది. ఇలా తప్పుడు రిపోర్టు యిచ్చిన ఆమెమీద తగుచర్యతీసుకోవాలని కోరుతున్నాను" అని పేర్కొంది. ఈ ఘర్షణ ఎంతదాకా వెళ్తుందోనని ఆత్రుతతో నిరీక్షిస్తున్నారు చాలామంది సినిమాజీవులు! ఒకరిమీద ఒకరు బురద చల్లుకుంటుంటే చూడడానికి కొందరికి వేడుక! ★






విశ్వామిత్రగా తెరపై నటించడమంటే, ముఖ్యమంత్రిగా ప్రజల ముందు నటించి మాయచేసినంత తేలికకాదుకదా. చేతులు, రికేటులతో షూటింగుకు ఆలస్యంచేస్తున్న రవోలంగ దృశ్యమిదే! ఎంత ఆలస్యమైనా, ఎన్నిచుట్లు విల్మ దండగైనా తీసిను మాత్రం బాగారావాలనే పట్టుదలతో పట్టంరోజులు మీనాక్షిశేషాద్రి ప్రాణాలు తోడేశాడు ఎన్టీఆర్.

# జనవాణి

(3వ పేజీ తరువ)

పి. బస్సు ప్రయాణంగురించి రూపిలి హేమ చంద్రి వ్రాసినదాని అందరి ప్రయాణీకుల వ్యధనూ వ్యక్తంచేస్తున్నది. 250 కి. మీ. బెంగుళూరు బస్సుతోనే అంత బాధఅయితే 450 కిలోమీటర్ల హైదరాబాదుకు ఈ పాడుబస్సులతో పడేబాధ ఏమని వర్ణించమంటారు? అది అనుభవిస్తే కాని తెలియదు.

నెల్లూరునుంచి పోయే బస్సులను మేదరమెట్ల దగ్గర నిలుపుతారు. అక్కడ దొరికేది భోజనంకాదు-బుట్టకూడు. ఎముకలను తీద్చుకోవాలనుకునే మగవారికి ఎక్కడో ఒకదగ్గర గోడ దొడుకుతుంది; కాని ఆడవారి పరిస్థితే భయంకరం. హైదరాబాదు నుంచి వచ్చేటప్పుడు కొండమల్లెపల్లిలో రోడ్డు ప్రక్క హోటళ్ళలో ఆపుతారు. అక్కడా అదేగోల. మిలిటరీ భోజనం తప్ప, బ్రాహ్మణ భోజనం దొరకదక్కడ.

ఆ బస్సుల స్పీడు గురించి ఏమి చెప్పమంటారు? ఎద్దులబండే నయం. చిన్నచిన్న వాహనాలుకూడా రయ్యమని ప్రాస్‌చేసి వెళ్ళిపోతుంటాయి. డ్రైవరును అడిగితే, మమ్మల్నేమిచేయమంటారు సార్, స్పీడు లిమిట్ చేయకుంటే రాకెట్‌లాగా నడుపమా అని సమాధానమిస్తారు. ఆ దేరూట్‌లో నడిచే మద్రాసు బస్సు 10, 11 గంటలకు నెల్లూరు చేరుతుందే, ఇవి 14 గంటల సమయం తీసుకుంటున్నాయి. ఆర్ టి సి ఆదాయం కోసం ప్రయాణీకులనిట్లా శిక్షించాలా?

గూడూరు — శివరాం

## జిల్లావార్తలు

(10వ పేజీ తరువ)

### కావలి జవహర్ రోజ్‌గార్ యోజన

కావలి డివిజన్‌లో జవహర్ రోజ్‌గార్ యోజన పథకం అమలు సమీక్షించడానికి ఒక సమావేశం జరిపారు. కావలి, జలదంకి, బోగోలు మండలసర్పంచ్‌లు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీ కె. రాజా అధ్యక్షత వహించారు. కావలి మండలానికి 6 లక్షల 48 వేలు, బోగోలు మండలానికి 5 లక్షలా 29 వేలు, జలదంకికి 4 లక్షలా 82 వేలు మంజూరైనాయని ఆయన చెప్పారు.

రోడ్లమంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి పథకంవిశేషాలు వివరించారు డి డి ఓ శ్రీ రోశయ్య పథకం అమలులోని నిబంధనలు విశదీకరించారు. మండలాధ్యక్షులు శ్రీ వాయుదు రామప్రసాద్, జయచంద్రారెడ్డి, శ్రీరాములు మాట్లాడారు.



## నివాళి

### శ్రీమతి గుండ్రా సరోజనమ్మ

జననం: 28-6-41 మరణం: 26-6-89

మా శ్రేయస్సుకై తన ఆయుష్షునే పణంగా ఒడ్డింది ఆ స్త్రీ మా కుటుంబాన వెన్నెల కురిపించుటకు తానే బలిఅయింది ఆ వనిత. మా జీవితాన వెలుగునింపుటకు తన బ్రతుకునే చీకటిమయంచేసుకుంది ఆ మహిళ. ఆనాడు ఆ తరంలో ఈ ఇంటి పెద్దకోడలుగా కాలిడింది ఆ అతివ. ఇన్నాళ్ళకు ఈ తరంలో మా వంశంలో పెద్దకోడలుస్థానం ప్రవేశపెట్టి శాశ్వతంగానిష్క్రమించింది ఆ మగువ. మృత్యువు పూరించిన శంఖధ్వనికి స్పందించి తరలివెళ్ళింది ఆ తరుణి మా అవసరంలో పూరించలేని వెలితినేర్పరచి వెడలింది ఆమె, మా లోగిట నిన్నగాక మొన్న మ్రోగిన పెళ్ళిమేళవాయిద్యాలు, నేటికి చెవుల్లో ప్రతిధ్వనిస్తున్న తాజా కలంత్రీల అల్కాల్పకాలంలోనే శోకాలు, రోదనలుగా పరిసమాప్తమయ్యాయి. నీ జ్ఞాపికలనే మా అస్థిపాస్తులుగా పరిగణిస్తూ, ప్రేతస్థిరోస్తూ, పూడుకుపోయిన గొంతుకతో

శ్రీమతి గుండ్రా పెంచలమ్మ, గుండ్రా మురళీధరరెడ్డి
గుండ్రా సీతారామిరెడ్డి, శ్రీమతి గుండ్రా మంజుల
శ్రీమతి గుండ్రా రంగమ్మ, గుండ్రా సతీష్‌కుమారరెడ్డి.

మహిమలూరు, ఆత్మకూరు మండలం, నెల్లూరు జిల్లా.

ఆమె కర్మక్రతువులు 12-7-89 నిలువు - 13-7-89 ఎత్తువేవు మహిమలూరులో మా స్వగృహమున జరుగును.


## WANTED

I. T. I. Electricians, one lady Clerk with a Qualification of Graduate (failed or passed) with Typing knowledge. Apply within 10 days with their own handwriting.

**KWALITY PLASTICS**
Nagendra Nager, Nawab pet, Nellore-2.

## ఆంధ్రా బ్యాంకు - వాకాడు

ఈ క్రింది నుదహరించినవారు మా బ్యాంకులోవున్న బకాయిలను ఎన్ని నోటీసులు పంపినను చెల్లించనందున వారికి చెందిన క్రింది బంగారు నగలు 26-7-89 తేది బుధవారము 3 గం||కు వేలము వేయబడును.

పేరు: శ్రీ అట్ల క్రిష్ణయ్య, వెల్లిపూడి.ఆభరణములు : 1) పైట పిన్ను-1, 2) సరుడు-1, 3) ఉంగరాలు-3, మొత్తము తూకం 46 గ్రాములు.

వేలం వాయిదా వేయుటకు లేక రద్దుచేయుటకు బ్యాంకు మేనేజరుగారికి సర్వహక్కులు గలవు.

-మేనేజరు

## WANTED

1. Experienced and handsome Receptionists and Telephone Operaters, First Preference will be given to Ladies.
2. One public Relations Officer.

Apply with full Particulars to.

MANAGER,
**HOTEL SHIVAM INTERNATIONAL**
Near Z. P. Office, Nellore - 3.

## కారు డ్రైవింగ్ నేర్పబడును

ప్రభుత్వపు క్రొత్త లైసెన్సు నిబంధనలకు అనుగుణంగా కారు డ్రైవింగ్ నేర్పించి లైసెన్స్ తీసి ఇవ్వబడును. స్త్రీలకు కూడా శిక్షణ ఇవ్వబడును. క్లాసులు ప్రారంభమగుచున్నవి. త్వరపడండి.

**శ్రీ రాజేశ్వరి మోటార్ డ్రైవింగ్ స్కూలు**
టవర్‌క్లాక్ ఎదురుగా మిద్దెపైన,
వి. ఆర్. కాలేజి సెంటర్, నెల్లూరు.
ఫోన్ : 6811.

## శ్రీ రంగనాథ యాత్రాస్పెషల్

28 రోజులు కాశీ, గయ, ప్రయాగ, హరిద్వార్, ఋషికేష్‌తో సహా

## సంపూర్ణ ఉత్తరదేశయాత్ర

31-8-89 తేది నెల్లూరు నుండి 2వ తరగతి స్లీపర్‌క్లాసులో బయలుదేరును రైలుఛార్జీ, కాఫీ-ఫలహారములు, భోజనముతో టిక్కెట్టు రు 2250/-.

నేపాల్, బదరీ, కేదారినాథ్ యాత్రలున్నూ యీ ప్రయాణములోనే ఏర్పాటుచేయబడును.

పూర్తివివరములకు
కె. కన్నయ్య
శ్రీ రంగనాథ యాత్రాస్పెషల్ సర్వీసు
21/602 రాతివారివీధి, నెల్లూరు-524 001. ఫోన్ : 8981


Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, - Nellore 524 001